www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 10 జనవరి 2023

5

చిత్తూరు

ప్రజా సమస్యలకు పరిష్కార వేదిక 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమంలో ఫిర్యాదులను అడిషనల్ ఎస్పీ ఏఆర్‌జి.నాగేశ్వర రావు స్వీకరించారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా అడిషనల్ ఎస్పీని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ త్వరితగతిన విచారణ జరిపి ఫిర్యాదు దారులకి న్యాయం చేయాలని సంభందిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మొత్తం 14 ఫిర్యాదులు అందాయి.

రాయితీ కొట్టేశారు.. రోడ్డుపైకి నెట్టేశారు..!

- ఏకెఆర్ గార్మెంట్స్ మూత
- రోడ్డున పడ్డ కార్మికులు
- 8 నెలలుగా జీతాలందక అవస్థలు
- పట్టించుకోని యాజమాన్యం

ఏకేఆర్ గార్మెంట్స్

ఏకేఆర్ గార్మెంట్స్‌లో పనిచేస్తున్న మహిళా కార్మికులు (ఫైల్‌ఫోటో)

ప్రజశక్తి- వికోట: మండలంలోని ఏకేఆర్ గార్మెంట్స్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయంతో వందలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి వీధినపడ్డారు. మండలపరిధిలోని బంగ్లాఊరులో 2017 సంవత్సరంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలోని పెద్దలతో ఉన్న సాన్నిహిత్యంతో స్థానిక నేతలు చిన్నతరహా పరిశ్రమలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు కల్పించారు. దీంతో మండలంలోని నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో సుమారు 14ఎకరాలు విస్తీర్ణంలో గార్మెంట్స్ నిర్మాణానికి నామమాత్రపు ధరలకు తమిళనాడు రాష్ట్రం తిరుచూర్‌కు చెందిన యాజమాన్యానికి అప్పగించారు.

అనతి కాలంలోనే అంతర్‌రాష్ట్ర స్థాయిలో ఎగుమతులు:

ఏకేఆర్ గార్మెంట్స్‌లో తయారైన అన్నిరకాల దుస్తులకు మంచి గిరాకీ ఉండడంతో కర్ణాటక రాష్ట్రం బెంగళూరు, తమిళనాడు రాష్ట్రం చెన్నై ప్రాంతాలకు వీటిని ఎగుమతి చేసేవారు. దేశంలో రాజ్యాలు, రాచరిక పాలన పోయినా వాటి లక్షణాలు ఇంకా ఉన్నాయనడానికి నిదర్శనమే నష్టాల పేరుతో గత ఎనిమిది నెలలుగా కార్మికులకు జీతాలు అందించకపోవడంతో వారు నరకయాతన అనుభవిస్తున్నారు. దీనికి తోడు ఉన్నఫలంగా యాజమాన్యం గార్మెంట్స్‌ను మూసివేసింది. ఈసంఘటనతో కార్మికులకు ఉపాధి కోల్పోయి వారు నిరుద్యోగులుగా మారి వలసబాట పడుతున్నారు. కార్మిక మహిళలకు చట్టబద్ధమైన ఉద్యోగభద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని సిఐటియు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు కూడా ఇవ్వకపోయినా చిన్న ఉపాధి లభించిందన్న ఆనందంతో తమ బతుకులు ఈడ్చుతున్న కూలీలకు యాజమాన్యం ఉన్నఫలంగా గార్మెంట్స్‌ను మూసి వేయడంతో ఉపాధి కరవై రోడ్డున పడ్డారు.

నష్టాల సాకుతో గార్మెంట్స్ విక్రయానికి యత్నం

ప్రపంచాన్ని కుదిపేసిన కరోనా మహమ్మారి ప్రభావంతో తిరగబడ్డ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో నష్టాలసాకుతో గార్మెంట్స్‌ను విక్రయించాలని యాజమాన్యం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వపరంగా కారుచౌకగా భూములు తీసుకుని వందలాది మందికి ఉపాధి కల్పించిన యాజమాన్యం నేడు ఉన్నఫలంగా గార్మెంట్స్‌ను మూసివేసి విక్రయానికి ప్రయత్నిస్తున్న తరుణంలో స్థానిక ప్రజాప్రతినిధులు చొరవచూపి ఈవిషయంపై సంబంధిత అధికారులతో చర్చించి కార్మికుల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

కార్మికుల జీతాలు చెల్లించి, ఉపాధి కల్పించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

వి.కోట మండలంలోని ఏకేఆర్ గార్మెంట్స్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయంతో వందలాది మంది కార్మికులు ఉపాధి కోల్పోయి వీధిన పడ్డారని, వీరికి బకాయిలు వున్న 8నెలల వేతనాలు చెల్లించి ఉపాధి కల్పించి ఆదుకోవాలి. ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఉన్నఫలంగా యాజమాన్యం గార్మెంట్స్‌ను మూసివేయడం దారుణం. లేబర్ అధికారులు వెంటనే స్పందించి ఏఆర్‌కె గార్మెంట్స్ యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికులకు న్యాయం చేయాలి. లేనిపక్షంలో ఆందోళన చేస్తాం.

వాలంటీర్ మృతికి

కారకులపై చర్యలు తీసుకోవాలి

- రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి
- శరవణ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఎం నాయకులు

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో 11వ వార్డు వాలంటీరు శరవణ మతికి కారణమైన వారిపై కఠినచర్యలు తీసుకొని వారి కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం శరవణ కుటుంబ సభ్యులను చిత్తూరు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద వారు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మనుషులం అని బెదిరించడం దారుణమన్నారు. అంతేకాకుండా డబ్బు అడిగితే ఇంట్లోవారిని చంపేస్తామని బెదిరించడంతో భయపడిన వాలంటీరు తానే ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. వాలంటీర్‌కే ఈపరిస్థితి ఉంటే మామూలు ప్రజల స్థితి ఆప్రాంతంలో ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ప్రజాప్రతినిధులు కూడా ఇలాంటి ఘటనలపై సీరియస్‌గా తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేలు, ఎంపిలు కూడా తమ పేర్లను వాడుకొని కిందిస్థాయిలో బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు కూడా బాధితులకు అండగా నిలబడి న్యాయం చేయాలని కోరారు. ఇలాంటి ఘటనలు రోజు జరుగుతూనే ఉన్నాయని, వెలుగులోకి కొన్ని మాత్రమే వస్తున్నాయని ఇలాంటివి మళ్ళీ పునరావతం కాకుండా చూడాలన్నారు. మృతుడు వాలంటీర్ కుటుంబానికి న్యాయం చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నదని తెలిపారు. అనంతరం సిఐతోపాటు కుటుంబ సభ్యులతో కలిసి కేసు విషయమై మాట్లాడడం జరిగిందన్నారు. వారికి న్యాయం జరిగే వరకు సిపిఎం అండగా వుంటుందని తెలిపారు. నాయకులు కె.సురేంద్రన్, పి.చైతన్య, బాలసుబ్రహ్మణ్యం, దాము పాల్గొన్నారు.

ఎన్ని కుట్రలు చేసినా.. మళ్లీ సిఎం జగనే ..

పల్లెబాటలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- సోమల: పాదయాత్ర ఫలితమే వైసిపి ఎన్నికల మానిఫెస్టో రూపొందిందని, ప్రజల కష్టాల మేరకు హామీలు ఇచ్చి అవి అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌దే అని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సదుం మండలంలో పల్లెబాట కార్యక్రమం చేపట్టిన మంత్రి మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తయిన నేపథ్యంలో, సదుం బస్ స్టాండ్‌లో ఉన్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 341 రోజుల్లో 3648 కిలో మీటర్లు పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల ఇబ్బందులను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గుర్తించారని పేర్కొన్నారు. ఆ పాదయాత్ర ఫలితంగానే వైసిపి ఎన్నికల మానిఫెస్టో సిద్ధం చేసిందని, ప్రజల కష్టాల మేరకు వారికి అవసరమైన హామీలు ఇచ్చి, ఆ హామీలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికి దక్కుతుందని అన్నారు. సాధారణంగా సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే ఎన్నికల కోసం ముఖ్యమంత్రులు ఎదురు చూసే వాళ్ళని, ఎన్నికల దగ్గరకు వచ్చాక పథకాలు అమలు చేసేవారని అన్నారు. అయితే ఎన్నికల కోసం ఎదురుచూసే రోజులు నుండి, ఎన్నికల లోపు 100 శాతం హామీలు అమలు చేయాలనుకునే పరిస్థితులను జగనే తీసుకొచ్చారని, ఎన్నికల ముగిసి అధికారంలోకి వచ్చిన తొలినాళ్ళ నుండే ఎన్నికల హామీలు అమలు చేసిన ఘనత సిఎం కు దక్కుతుందన్నారు. సదుం మండలంలోని తిమ్మనాయునిపల్లి, గొంగివారిపల్లి, అమ్మగారిపల్లి, సదుం, రెడ్డివారిపల్లి, చింతపర్తివారిపల్లి గ్రామం పంచాయతీల పరిధిలోని 33 పల్లెలు పర్యటించారు. అందరి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. సదుం మండలంలో మొదటిరోజు పల్లెబాట కార్యక్రమంలో భాగంగా పలు భవనాలు ప్రారంభించారు. కలకటవారిపల్లిలో సచివాలయం, రెడ్డివారిపల్లిలో ఆర్బికే భవనాలు ప్రారంభించారు. అదేవిధంగా దిగువకురపల్లి, అమ్మగారిపల్లి, బందార్లవారిపల్లి, రెడ్డివారిపల్లి, పిడిగోవులవారిపల్లి, చింతపర్తివారిపల్లిలో అంగన్వాడీ భవనాలు ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి ఎంపీపీ మల్లప్ప ఎంపీడీవో వరప్రసాద్‌రెడ్డి, తహశీల్దార్ చంద్రశేఖర్ సర్పంచులు, ఎంపీటీసీలు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

జలదాత జగన్..

డిప్యూటీ ముఖ్యమంత్రి నారాయణస్వామి

పుష్కరిణి ఆధునీకరణకు భూమి పూజ చేస్తున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చి ప్రతి సామాజిక వర్గం ఆర్థిక అభివద్ధి చెందడానికి కషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి గడపలోనూ బ్రహ్మరథం పడుతున్నారని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి అన్నారు. సోమవారం మండలంలోని ఆర్కేవీబీపేట, ఎంఎం విలాశం, కేశవకుప్పం పంచాయతీలో పలు అభివద్ధి పనులకు ఎంపీపీ లతాబాలాజీ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభివద్ధికి అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రతి ఇంటా జగన్ అంటూ జగన్ జపం పడుతున్నారని గుర్తు చేశారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా చరిత్రలో నిలిచిపోయే సంక్షేమాలు అందిస్తున్న ఘనత ఒక్క జగన్మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. సుఖ సంతోషాలతో ఉన్న ప్రజలను రెచ్చగొట్టేందుకు చంద్రబాబు మోసం చేసేందుకు నిత్యావరస సరుకుల పేరుతో రప్పించి 11 మందిని పొట్టన పెట్టుకున్నాడని మంత్రి దుయ్యబట్టారు. ప్రాజెక్టుల నిర్మాణాలు, గ్రామాల్లో ప్రతి ఇంటికీ శుద్ధ జలం అందించాలన్న తపనతో గ్రామాల్లో ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేసి జలదాతగా నిలిచారని, అలాగే దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని అందించి ప్రాణదాతగా చరిత్రలో నిలిచి పోయారన్నారు. చంద్రబాబు ప్రజాదారణ కోసం 'ఇదేమి ఖర్మ.. మన రాష్ట్రానికి, బాదుడే బాదుడు అని అర్థం లేని సమావేశాలు నిర్వహించి అమాయక ప్రజల ప్రాణాలను నిలువునా బలిగొంటున్నారన్నారు. బాబుకు ప్రజల ప్రాణాల కంటే అధికార దాహమే ఎక్కువని విమర్శించారు. పేద విద్యార్థులకు, అమ్మ ఒడి,ఆంగ్లమాధ్యమం అందించడం బాబు జీర్ణించుకోలేక ఎల్లో మీడియాలతో సంక్షేమ పథకాలపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ బడులకు మహర్దశ కల్పించి కార్పొరేటే స్థాయిలో పిల్లలకు ఉన్నత చదవులు అందిస్తున్న ఘనత జగన్నదే అన్నారు. బాల్యదశలోనే అన్ని భాషలు నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందని.. వాటిని దష్టిలో పెట్టుకుని సీఎం జగన్మోహన్‌నెడ్డి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.

చిన్ననాటి కల నెరవేరింది..

చిన్నప్పటి నుంచి కన్నకల నేటితో నెరవేరిందని ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. సోమవారం జడ్పీనిధులు రూ.40 లక్షలతో ఆర్కేవీబీపేట గ్రామంలోని యల్లమ్మగుంటకు జడ్పీసీఈవో ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మార్చిలోపు పనులు పూర్తి చేసి గ్రామస్థులకు అంకితం చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. గ్రామాల అభివృద్ధికి తాను ఎప్పుడు సిద్ధంగా ఉంటానన్నారు.

రూ.75 లక్షలతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు

ఆర్కేవీబీపేట పంచాయతీలో ఇందిరా కాలనీలో ఆర్వోప్లాంట్, ఆర్కేవీబీపేట గ్రామంలో రక్షిత మంచినీటి ట్యాంకు, రాజులు కండిగలో ఆర్వోప్లాంటు, ఎంఎం విలాసం పంచాయతీలో రూ.12లక్షలతో అంగన్వాడీ భవనం నిర్మాణాన్ని ప్రారంభించారు. అలాగే కేశవకుప్పం పంచాయతీలో ఆర్వో ప్లాంటు ప్రారంభించి ప్రతి ఇంటికీ శుద్ధ జలం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ధనంజయవర్మ, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి, సర్పంచులు దివ్య, జ్యోతి, వైస్ ఎంపీపీలు కార్తీకరెడ్డి, మణెమ్మ, కోఆప్షన్ మెంబర్ ప్రభాకర్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ సుగుణమ్మ, గోపినాథ్, రామ్మూర్తి, ఎంపీడీవో మోహనమురళీ, డీఈ దయాకర్‌రెడ్డి, తహసీల్దార్ అమర్నాథ్, ఏడీఈ నాగరాజు, సీడీపీవో పద్మసునంద, లోకనాథంనాయుడు, పురంధర్, ధనశేఖర్ వర్మ, ధనరాజ్, అధికారులు పాల్గొన్నారు.

స్పందనకు 177 అర్జీలు

స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లాకలెక్టర్ హరినారాయణన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యం.హరి నారాయణన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, అసిస్టెంట్ కలెక్టర్ వై.మేఘ స్వరూప్, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌లతో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 177 అర్జీలు రాగా, ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 73, విద్యాశాఖ 5, వైద్య మరియు ఆరోగ్య శాఖ 2, పశు సంవర్ధక శాఖ 2, హౌసింగ్ శాఖ 10, జిల్లా ఎంప్లాయ్మెంట్ ఆఫీసు 2, సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ 1, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ 1, పోలీసు శాఖకు 1, ఇతరులు 9, అన్ రిజిస్టెడ్ పిటిషన్స్ ఆన్‌లైన్‌లో నమోదు కానివి (రేషన్‌కార్డ్స్, పింఛన్లు మరియు ఇతరులు) 71, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు, జిల్లా జాయింట్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, డీఆర్ఓకు అందజేశారు. జిల్లా అధికారులు వచ్చిన అర్జీల మీద సత్వరం చర్యలు తీసుకుని పరిష్కరించాల్సిందిగా కలెక్టర్ జిల్లా అధికారులను ఆదేశించారు. వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల పై దృష్టి పెట్టాలి : జెసి

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్

రాష్ట్ర ప్రభుత్వం గృహనిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ఉగాది నాటికి 25వేల గృహాల నిర్మాణాన్ని లక్ష్యంగా మీరే నిర్ణయించడం జరిగిందని, లక్ష్యాలను చేరేలా పనులు వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. సోమవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ గృహనిర్మాణాలపై వీడియో కాన్ఫరెన్స్‌ను హౌసింగ్ పీడీ పద్మనాభంతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఅవుట్లలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఇంకా ఏవైనా పెండింగ్లో ఉంటే వెంటనే ఆ పనులు చేసేలా చూడాలని అన్నారు. వారంవారం నిర్ణయించుకున్న లక్ష్యాలను చేరేలా ప్రణాళికలు తయారు చేసుకుని వేగవంతం చేయాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్‌స్థాయి నుంచి ఇంజనీరింగ్ అధికారుల వరకు అందరూ కలిసి గహనిర్మాణాలను వేగవంతంగా జరిగేటట్లు చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన 5లక్షల గహాల లక్ష్యాన్ని మన జిల్లాలో ఇప్పటికే నిర్ణయించుకోవడం జరిగిందని ఆ ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంపీడీవోలు, గహ నిర్మాణశాఖ అధికారులు పాల్గొన్నారు.

అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు : మేయర్

అదనపు నిధులు తెచ్చుకుందాం : ఎమ్మెల్యే

చిత్తూరు నగర పాలక సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న నగర మేయర్ అముద

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరపాలక పరిధిలోని అన్ని వార్డుల్లో అభివద్ధి పనులు చేపట్టాలని, ఇందుకోసం కార్పొరేటర్లు ప్రాధాన్యతాక్రమంలో పనులను ప్రతిపాదించాలని నగర మేయర్ ఎస్.అముద పిలుపునిచ్చారు. చిత్తూరు నగరపాలక కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం మధ్యాహ్నం నగర మేయర్ ఎస్.అముద అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యుల హోదాలో చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హాజరయ్యారు. సమావేశంలో మేయర్ మాట్లాడుతూ నగరంలో జరుగుతున్న అభివద్ధి పనులతో పాటుగా క్షేత్రస్థాయిలో అత్యవసర పనులు చేయించడంలో భాగంగా ఒక వార్డుకు రూ.5లక్షల వరకు ప్రతిపాదనలు సిద్ధంచేసి సమర్పించాలని అన్నారు. అన్నివార్డుల్లో సమగ్ర అభివద్ధి లక్ష్యంగా కషి చేస్తున్నట్లు వివరించారు. చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో మరిన్ని అభివద్ధి పనులు కోసం అదనపు నిధులు మంజూరు చేయాలని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కోరినట్లు వివరించారు. ప్రస్తుతం గడపగడపకు కార్యక్రమంలో భాగంగా వార్డు సచివాలయాలకు మంజూరు చేసిన రూ.20 లక్షలతో పనులు చేపట్టాలని పిలుపునిచ్చారు.

అభివృద్ధి పనులపై ప్రజెంటేషన్...

నగరపాలక సంస్థ పరిధిలో ఇటీవల కాలంలో చేపట్టిన, త్వరలో చేపట్టనున్న పలు అభివద్ధి పనులపై నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కౌన్సిల్ సభ్యులకు వివరించారు. నగరంలో కూడళ్ల సుందరీకరణ, పార్కుల అభివద్ధి, గంగినేని చెరువు పార్క్‌లో ఓపెన్ జిమ్, జగనన్న హరిత నగరాల పనులు, స్మార్ట్ స్ట్రీట్ పనులు, క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. జగనన్న శాశ్వత భూరక్ష హక్కు పథకంపై సభ్యులకు అవగాహన కల్పించారు.

కౌన్సిల్ తీర్మానాలు...

కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని అంశాలు

నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ మున్సిపల్ క్వార్టర్స్‌లలో ప్రస్తుతం నివాసం ఉంటున్న ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులకు నివాసాలను స్వాధీనం చేయాలనే అభ్యర్థన మేరకు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ప్రభుత్వం వారి అనుమతి కొరకు సిఫార్సు చేయడానికి కౌన్సిల్ ఆమోదించింది. జాతీయ కాలుష్య నియంత్రణ మండలి స్వచ్ఛమైన గాలి కార్యక్రమంలో భాగంగా జిల్లా కమిటీ ద్వారా ఆమోదించబడిన 2021-22, 2022-23 సంవత్సరానికి మంజూరు చేయబడిన నిధులను ఖర్చు చేయుటకు కౌన్సిల్ ఆమోదించింది. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మెజారిటీ కార్పొరేటర్ల ఫిర్యాదు మేరకు నగరపాలక సంస్థలో సీనియర్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కే.కుమార్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేయడానికి తీర్మానిస్తూ టేబుల్ అజెండాగా ఆమోదించారు. కౌన్సిల్ సమావేశంలో భాగంగా పలువురు కార్పొరేటర్లు తమ వార్డు పరిధిలోని సమస్యలను సభ ముందు ఉంచారు. కార్పొరేటర్ల సమస్యలపై నగర కమిషనర్ అరుణ సమాధానాలు చెప్పారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు ఆర్.చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు.

'పివికెయన్'లో ఘనంగా సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతిని పురస్కరించుకొని స్థానిక పివికెయన్ ప్రభుత్వ డిగ్రీకళాశాల్లో సోమవారం ఘనంగా సంక్రాంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. కళాశాల ఆవరణంలో పొంగళ్ళు, గొబ్బెమ్మలు, ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థుల సంప్రదాయ నృతాలు ఆకట్టున్నాయి. కళాశాలప్రిన్సిపాల్ ఆనందరెడ్డి విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో సంక్రాంతి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మహిళా అధ్యాపకులు గొబ్బేమ్మలతో పొంగళ్ళు పెట్టారు. విద్యార్థులతో సందడితో కళాశాల ఆవరణం తెలుగు సాంప్రదాయాలతో కళకళాడింది. ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం కళాశాల అధ్యాపకులకు, విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎంఎల్‌సి విఠపు బాలసుబ్రమణ్యం

ఫేస్ యాప్ రద్దు చేయాలి

ఎంపీకి అంగన్వాడీల వినతి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: అంగన్వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఫేస్‌యాప్‌ను రద్దు చేయాలని సోమవారం రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పుంగనూరులో వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షురాలు, పుంగనూరు ప్రాజెక్టు కార్యదర్శి పద్మ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ సెంటర్‌లో పేద గర్భిణీలు, బాలింతలు, పిల్లలు అనేకరకాల సేవలు సేవలందిస్తున్నామని, వారికి సేవలందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ సెంటర్లలో మౌలిక వసతులు లేక విద్యుత్ సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల హాజరు కోసం ఫేస్‌యాప్‌ను తీసుకురావడం సరైంది కాదని, వెంటనే రద్దు చేయాలని కోరినట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే హెల్పర్లకు ప్రమోషన్లు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, ప్రమోషన్‌లో రాజకీయ జోక్యం ఆపాలని తెలిపారు. కుప్పం ప్రాజెక్టులో అంగన్వాడీలను వేధిస్తున్న సిడిపిఓపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటిని వెంటనే రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో పుంగనూరు ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి వరర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

సానుకూలంగా స్పందించిన ఎంపీ

అంగన్వాడీ నాయకులు తెలియజేసిన సమస్యలన్నీ ఓపిగ్గా విన్న ఎంపీ ఈసమస్యల పరిష్కారం కోసం కషి చేస్తానని సానుకూలంగా స్పందించడంతో అంగన్వాడీలు హర్షం వ్యక్తం చేశారు.

వేగంగా స్పందన వినతుల పరిష్కారం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: 'స్పందన' కార్యక్రమంలో అందే వినతలను వేగంగా పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వినుతులను కమిషనర్ స్వీకరించారు. ఈ సందర్భంగా స్పందన వినతుల పరిష్కారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. వినతులపై క్షేత్రస్థాయిలో విచారణ చేయాలన్నారు. స్పందన కార్యక్రమంలో మొత్తం 14 వినతులు అందాయని, ప్రజారోగ్య విభాగం -4, రెవెన్యూ -3, టిపిఓ -3, మెప్మా -2, ఇంజనీరింగ్, అకౌంట్స్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున వినతులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, ఎంఈ ధనలక్ష్మీ, అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న నగర కమిషనర్

బీసీల అభివృద్ధికి పనిచేయాలి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: బీసీల అభివద్ధికి పనిచేస్తామని జిల్లా బీసీ మహిళా అధ్యక్షురాలు దేవి అన్నారు. సోమవారం మండలంలోని చిత్తూరు జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు లక్ష్మీ ప్రసన్న స్వగహంలో నూతనంగా ఎన్నికైన జిల్లా బీసీ సంఘ నాయకులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెనుకబడిన కులాల అభివద్ధికి బీసీ సంఘం ఏర్పడిందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కష్ణయ్య రాష్ట్ర అధ్యక్షులు వెంగళరావు కార్యవర్గంలో బీసీల కోసం పోరాటం చేస్తున్నట్లు యావత్ భారత దేశం జనాభాలో 50 శాతం బీసీలు అధికారానికి దూరంగా ఉన్నారని.. యావత్ భారతదేశంలోని బీసీలు ఒక తాటిపైకి వచ్చి అధికారం చేపట్టేందుకు బీసీలు సహకరించాలన్నారు. కార్యక్రమంలో రాయలసీమ అధికార ప్రతినిధి నారాయణస్వామి, గౌరవాధ్యక్షులు మునిరత్నం, గౌరవ సలహాదారులు వీరశంకరయ్య, ఎంపీపీ అమరావతి, రాయలసీమ రజక సంఘాల ఐక్య వేదిక కార్యదర్శి చిరంజీవి, విశ్రాంత తహసీల్దార్ వెంకటకష్ణ, జీడీ నెల్లూరు అధ్యక్షులు పాండు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గురుమూర్తి, పూతలపట్టు నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోదండ, తగ్గువారిపల్లి సర్పంచ్ వాణిప్రియ, ఆటోయూనియన్ ఖాదర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలోకి చేరికలు



ప్రజాశక్తి-గుడిపల్లి: గుడిపల్లి మండలం యమగానపల్లి గ్రామ పంచాయతీలోని 20 టీడీపీ కుటుంబాలు, కుప్పిగానిపల్లి పంచాయతీ కోటచెంబగిరి గ్రామంలో 4 కుటుంబాలు టీడీపీ నుంచి వైసీపీలోకి ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో సోమవారం చేరారు. మండల కోకన్వీనర్ రామ్మూర్తి , జడ్పీటీసీ కష్ణమూర్తి, మండల ప్రచార కార్యదర్శి వెంకటాచలం, నియోజకవర్గ యువత అధ్యక్షులు రవి, వెంకటేశుతదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మొండివెంగనపల్లి పంచాయతీ నెమళ్లగుంటపల్లి గ్రామంలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి చొరవతో ఇంటి పట్టాల సమస్య పరిష్కారానికి సోమవారం గ్రామస్థులతో అధికారులు, నాయకులు సమీక్షించారు.

వీలైనంత త్వరగా గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు పుల్లారెడ్డి, హౌసింగ్ డీఈ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ చల్లంపాళ్యెం సుకుమార్, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్, కో ఆప్షన్ సభ్యులు వెంకటేష్, పుత్తూరు మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు మరకాలకుప్పం రామయ్య, మాజీ సర్పంచ్ గోవిందన్, ఎంపీటీసీ గుణశేఖర్, నాయకులు రామ్మూర్తి, పొన్నయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నకనంలో టిప్పరు బోల్తా

ప్రజాశక్తి-కార్వేటినగరం: చిన్నకనంలో టిప్పర్ బోల్తాపడిన సంఘటన మండల కేంద్రం సమీపంలోని చిన్నకనంలో సోమవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. పచ్చికాపల్ల నుంచి కార్వేటినగరం మీదుగా తమిళనాడుకు ముగ్గుపిండి తరలిస్తున్న టిప్పర్

మలుపును గుర్తించకుండా అతి వేగంగా వచ్చి అదుపు తప్పి చిన్నకనుమ వద్ద బోల్తా పడింది. నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటున్న రోడ్డుపై ఆ సమయానికి ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. రోడ్డును ఆనుకుని ఉన్న 33 కేవీ విద్యుత్ స్తంభానికి తగలకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా ఆర్అండ్ బీ అధికారులు సందర్శించి సేఫ్టీవాల్ ఏర్పాటు చేయాలని, ప్రమాద సూచిక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

వైసీపీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి- రామకుప్పం : గ్రామపంచాయతీల అభివద్ధి కోసం అవసరమైన నిధులు మంజూరు చేసి గ్రామాల అభివద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కషి చేస్తోందని విజలాపురం సర్పంచ్, వైసీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని విజలాపురం గ్రామపంచాయతీలో వీధి దీపాలు మరమ్మతులు చేయించారు. ఆయన మాట్లాడుతూ పేదలందరికీ పక్కాగహాలు మంజూరు చేస్తామన్నారు. అభివద్ధి పథకాలతో రాష్ట్రం ముందంజలో ఉందని, రాజకీయాలకు అతీతంగా పంచాయతీలో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రజలు సకాలంలో నీటి, ఇంటి పన్నులను పంచాయతీలకు జమచేసి అభివద్ధికి సహకరించాలని అన్నారు. తెలియజేశారు.

అంగన్వాడీ కేంద్రానికి తాళం

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: పాతూరునత్తం అంగన్వాడీ కేంద్రానికి మూడు రోజులుగా తాళం వేశారు. అయితే కేంద్రంలోనే ఉన్నట్లు.. పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందిస్తుండటం గమనార్హం. అధికారులు స్పందించి వెంటనే విచారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఛాత్రోపాధ్యాయులు డిజిటల్ నైపుణ్యాలను పెంచుకోవాలి

- డైట్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చెంగల్‌రాజు

ప్రజాశక్తి- కార్వేటినగరం: ఛాత్రోపాధ్యాయులు డిజిటల్ నైపుణ్యాలను పెంచుకుని భవిష్యత్తులో తమ వత్తిలో రాణించాలని జిల్లా విద్యాశిక్షణా సంస్థ (డైట్) ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ చెంగల్‌రాజు అన్నారు. సోమవారం డిజిటల్ బోధనలో సెల్‌ఫోన్ వినియోగం అనే అంశంపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవిడ్ మహమ్మారి అనంతరం పాఠశాలలో డిజిటల్ విద్యకు ప్రాధాన్యత పెరిగిందన్నారు. కంప్యూటర్, ల్యాప్‌టాప్ వంటి సౌకర్యాలు అందుబాటులో లేని మారుమూల పాఠశాలల్లోనూ ఉపాధ్యాయులు తమ సెల్‌ఫోన్‌లను సమర్థవంతంగా డిజిటల్ బోధనకు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆదర్శ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తరగతి గది బోధన మొత్తం డిజిటల్ మాధ్యమం ద్వారానే ఉంటుందని, ఛాత్రోపాధ్యాయులు దీనికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం డైట్ అధ్యాపకులు మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న జాతీయ విద్యావిధానం 2020 డిజిటల్ బోధనా శాస్త్ర వినియోగం ఫలితాలు అనే పరిశోధన ప్రాజెక్టులో భాగంగా ఈ కార్యశాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డైట్ అధ్యాపకులు ప్రభాకర్, నిర్మల, దేవప్రసాద్, మహమ్మద్ రఫీ, శ్రీనివాసులురెడ్డి, నాగరాజునాయక్, రెడ్డివెంకటరమణ, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ టీఎస్ అనిత ఛాత్రోపాధ్యాయులు తదిరులు పాల్గొన్నారు.

బోడిపాటివారిపల్లిలో 'పొలంబడి'

ప్రజాశక్తి- రొంపిచెర్ల: మండల కేంద్రంలోని బోడిపాటివారిపల్లిలో సోమవారం మండల వ్యవసాయ అధికారిని జి.సుధారాణి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా భాగంగా పొలంబడి రైతుల పొలాలలో వరినాట్ల వేయడం జరిగింది. ఈసందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ పొలంలో భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులను వేయాలని తెలియజేశారు. పొలంలో కలుపులు రాకుండా ముందస్తుగా నాట్లువేసి ముందు కలుపు మందులను ఇసుకలో కలిపి చల్లడం చేయాలన్నారు. నాట్లు వేసేముందు వరుస పద్ధతిలో నాట్లు వేయడం వలన గాలి వెలుతురు బాగా తగిలి పిలకలు అధికంగా పచ్చగా

దిగుబడి పెరుగుతుందన్నారు. దీనివల్ల అధిక దిగుబడిని సాధించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈఓ ఖాదర్‌వల్లి, వ్యవసాయ సహాయకులు వెంకటరమణ నాయక్, రైతులు పాల్గొన్నారు.

కళాకారులకు గుర్తింపు తీసుకురావాలి

ప్రజాశక్తి-పలమనేరు : కళాకారులకు తగిన గుర్తింపు ఇచ్చినప్పుడు కళలు, సంస్కతి విరాజిల్లుతుందని అవధాన కళానిధి శతావధాని ఆముదాల మురళి పేర్కొన్నారు. సోమవారం స్థానిక కళామందిరంలో జాతీయ స్మారక పురస్కారాల కార్యక్రమం జరిగింది. తెలుగు సాహిత్య

సాంస్కతిక సమితి లాగా పలుసంస్థలు కషిచేస్తే తెలుగు భాష, కళలు, సంస్కతి పరిఢవిల్లుతాయన్నారు. పైనేని చిన్న బుచ్చినాయుడు స్మారక జాతీయ పురస్కారాన్ని ప్రముఖ కథా రచయిత పేరూరు బాలసుబ్రమణ్యంకు, నాగ మనెమ్మ జాతీయ స్మారక మహిళా పురస్కారాన్ని రత్నారెడ్డి గంగిరెడ్డి దంపతులకు, చేగు సుభద్రమ్మ స్మారక పురస్కారాన్ని శ్రీపురం శీతారామయ్యకు, బసయ్య స్మారక జాతీయ పురస్కారాన్ని అముదాల మురళికి, రాజన్న స్మారక పురస్కారాన్ని నాగశివ ప్రసాద్‌కు, దండపల్లి క్రిష్ణప్ప స్మారక పురస్కారాన్ని హరికథ భాగవతారిణి జయశ్రీకి అందించారు. సంస్థ కార్యదర్శి పుష్ప, ఎల్లంపల్లి నరేంద్ర, చంద్రశేఖరయ్య గురుమూర్తి, నరసింహులు శెట్టి, ముఖ్యఅతిథులుగా మాధవరెడ్డి జొన్నవిత్తుల శ్రీరామ చంద్రమూర్తి, శ్రీకాంత్, చంద్రయ్య శెట్టి, గిరిధర్ మూర్తి సుదర్శన ఆచారి, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటికకు దారి చూపాలని వినతి

ప్రజాశక్తి -రామకుప్పం: మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీ బగళనత్తం గ్రామంలో శ్మశానవాటికకు దారి చూపాలని సర్పంచ్ రాజగోపాల్, కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజేశ్వరి సురేంద్ర రెడ్డి, వైసిపి ప్రచార కార్యదర్శి కేశవరెడ్డి సోమవారం మండల రెవెన్యూ ఉప తహశీల్దార్ కౌలేష్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా శ్మశాన వాటికకు దారిలేక ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజాప్రతిథుల సహకారంతో దారికి ముళ్ళపొదలను తొలగించి సర్వే చేసి



శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, నేతలు నాగరాజురెడ్డి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ శిలాఫలక గోడ కూల్చివేతపై నిరసన

ప్రజాశక్తి- పలమనేరు : పలమనేరు రూరల్ మండలం కొలమాసనపల్లి పంచాయతీ గొల్లపల్లిలో రెండు రోజుల క్రితం తెలుగుదేశం పార్టీ నాయకులు ఓ ప్రైవేట్ స్థలంలో ఎన్టీఆర్ శిలాఫలక గోడను నిర్మిస్తున్న సమయంలో అధికార పార్టీ నేతల ప్రోద్బలంతో అధికారులు తొలగించడాన్ని నిరసిస్తూ పలమనేరు ఆర్డీవో కార్యాలయం ఎదుట తెలుగుదేశం పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. అధికారుల వ్యహరిస్తున్న తీరును తప్పుబట్టారు. స్వయంగా తాసిల్దార్ శిలాఫలక నిర్మిస్తున్న స్థలమును పరిశీలించి పిమ్మట ఎటువంటి ఆక్షేపణ చెప్పలేదని తెలిపారు. కేవలం అధికార పార్టీ నాయకుల పోర్బలంతో తాసిల్దారు తలొగ్గి పోలీసులను అడ్డుపెట్టుకొని శిలా ఫలకం గోడను పోల్చడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం

చేశారు. టిడిపి పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆర్ బి సి కుట్టి గిరిబాబు జగదీశ్వర్ నాయుడు రూరల్ మండల ప్రధాన కార్యదర్శి గణేష్, గ్యాస్ నాగరాజు, సుబ్రహ్మణ్యం గౌడు, నదీమ్ తో పాటు సుమారు 50 మంది కి పైగా పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్టులు వితరణ

ప్రజాశక్తి- చౌడేపల్లె: మండలంలోని శెట్టిపేట పంచాయతీ, మేకల చిన్నేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నాగమల్లిక అధ్యక్షతన సోమవారం బెంగళూరులో స్థిరపడిన మేకల చిన్నేపల్లెకు చెందిన కొండూరు శాంతమ్మ కుమార్తె సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సునీత రూ.35 వేలు విలువ చేసే టీషర్టులను వంద మంది విద్యార్థులకు అందజేసి తన ఔర్యాన్ని చాటుకున్నారు. దాత సునీత మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకోవాలని, క్రీడల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. భవిష్యత్తులో తనవంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

సంకల్పయాత్రకు నాలుగేళ్లు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జగన్ మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర సోమవారానికి నాలుగేళ్ళుపూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట వైఎస్ఆర్ విగ్రహానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీనివాసులు, వైఎస్ ఛైర్మన్ రమ్య, జిల్లా పరిషత్ ఉద్యోగులు నివాళ్ళు అర్పించారు. ఛాంబర్‌లో కేక్ కట్ చేశారు. జడ్పీ వైస్ ఛైర్‌పర్సన్ కుమారి, ఆర్.రమ్య, జడ్పీటీసీ ఎం.బాబు, విజ్ఞాన దీప్తి విద్యా సంస్థల అధినేత నరేష్ చంద్రారెడ్డి రులు పాల్గొన్నారు.

తాటిమాకులపాళ్యం గోపికి డాక్టరేట్

ప్రజాశక్తి- పుంగనూరు: ఫార్మా సూటికల్ సైన్స్ విభాగంలో పరిశోధన చేయడంతో డాక్టరేట్ ఇచ్చారని పట్టణానికి చెందిన జి.గోపి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని తాటిమాకుల పాళ్యంకు చెందిన జి.గోపి జేఎన్టీయూ అనంతపురంలో

ఫార్మా సూటికల్ సైన్సెస్ విభాగంలో డిజైన్ డెవలప్మెంట్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ నికర్డిపిన్ హెచ్‌సీఎల్ నానో పార్టీక్యూలార్ ఫార్ములేషన్స్ అనే అంశంపై పరిశోధన చేసినట్లు తెలిపారు. రత్నం ఫార్మసీ కాలేజ్ నెల్లూరుకు చెందిన డాక్టర్ బి.కుమార్, కష్ణ యూనివర్సిటీ మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కేబీ.చంద్రశేఖర్ పర్యవేక్షణలో పరిశోధనలు చేయడంతో పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం మదనపల్లి మహతి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా డాక్టరేట్ అందుకున్న జి.గోపి మాట్లాడుతూ తనకు డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని, ఇందుకు సహకరించిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కతజ్ఞతలు తెలిపారు. గోపికి మహతి కళాశాల చైర్మన్, ప్రిన్సిపల్, ప్రొఫెసర్లు శుభాకాంక్షలు తెలిపారు.

పాఠశాలల్లో జెడ్‌పి సీఈఓ తనిఖీలు

ప్రజాశక్తి - ఎస్ఆర్.పురం: ఎస్ఆర్ పురం జడ్పీ హైస్కూల్‌లో మన బడి - నాడు నేడు పథకం కింద చేపట్టిన పనులను జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణపనులలో నాణ్యత ఉండాలని, అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని, భవనాలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల బోధనబోధనేతర సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం పలు రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణంలో పరిశుభ్రత పాటించాలని సూచించారు.

సమ్మేటివ్ పరీక్షలు తనిఖీ

ప్రజాశక్తి- పులిచెర్ల: సంగ్రహణాత్మక మూల్యాంకనం (సమ్మేటివ్) పరీక్షలతో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని ఎంఇఒ సిద్ధరామయ్య తెలిపారు. మండలంలోని కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నిర్వహిస్తున్న సమ్మేటివ్ 1 సైన్స్ పరీక్షలను ఎంఇఒ సిద్ధరామయ్య, హెచ్ఎం పోకల తాతయ్యతో కలిసి తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంఇఒ సిద్ధరామయ్య మాట్లాడుతూ సమ్మేటివ్1, 2 పరీక్షలతో విద్యార్థుల సామర్థ్యాలను మెరుగుపరచడం జరుగుతుందన్నారు. అనంతరం పరీక్షలు జరుగుతున్న గదులకు వెళ్లిన ఎంఇఒ విద్యార్థులు రాస్తున్న పరీక్షలను పరిశీలించారు.

చిత్తూరు జిల్లా ఫ్యాప్టో కార్యవర్గం ఏకగ్రీవం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సోమవారం ఎస్టియు చిత్తూరు కార్యాలయంలో చిత్తూరు జిల్లా ఫ్యాప్టో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా ఫ్యాప్టో కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా చైర్మన్‌గా ఎ.మునఫ్, సెక్రెటరీ జనరల్‌గా కె.హేమాద్రి, ఆర్థిక కార్యదర్శిగా కె.గోపీనాథ్, కో చైర్మన్లుగా జి.మునిర్ అహమద్, బి.రామమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్‌గా జివి.రమణ, పి.దేవరాజులు రెడ్డి, ఎం.కిరణ్ కుమార్, ఆర్. రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నేర సమాచారం

రోడ్డు ప్రమాదంలో వాలంటీర్ మృతి

ప్రజాశక్తి- సోమల: ద్విచక్ర వాహనంలో తన బంధువుతో కలిసి వెళుతూ స్పీడ్ బ్రేకర్ వద్ద ప్రమాదవశాత్తు వాహనం నుండి క్రిందపడి ఎస్.నడింపల్లి పంచాయతీ కరకమంద ఎస్టీకాలనీకి చెందిన వాలంటీరు లక్ష్మీదేవి (22) అక్కడికక్కడే మతిచెందింది. సోమవారం సాయంత్రం 6గంటలకు సొంత పనిమీద తలకోనకు వెళ్లి వస్తూ రొంపిచర్ల సమీపంలో ద్విచక్ర వాహనంపై నుండి ప్రమాదవశాత్తు కిందపడి అక్కడికక్కడే మరణించింది. వాలంటీర్ మతిపై సర్పంచ్ వెంకటరమణ, వైస్ ఎంపీపీ ప్రభాకర్ సంతాపాన్ని తెలియజేశారు.

భారతి మృతికి నివాళి

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని గోనుమాకులపల్లి గ్రామంలో భారతి ఆకస్మికంగా మతి చెందారు. గ్రామానికి చెందిన వైసిపి నాయకులు రెడ్డప్ప కుటుంబంలో మంగళవారం భారతి మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ, రాష్ట్ర వైసిపి నాయకులు ఆర్.విజయ భాస్కర్‌రెడ్డి మతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నివాళు లర్పించిన వారిలో స్థానిక నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు ఉన్నారు.

శస్త్రచికిత్సలకు 32 మంది ఎంపిక

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కంటి శస్త్రచికిత్సలకు 32 మందిని ఎంపిక చేసినట్లు శంకర్ నేత్రాలయ కంటి పరీక్ష నిర్వాహకులు మురళీ తెలిపారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో మిషన్ ఫర్ విజన్, శంకర్ నేత్రాలయ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 45 మంది కంటి పరీక్షలు చేసుకోగా.. 32 మందికి కంటి సమస్యలను గుర్తించామని.. వీరికి చెన్నై శంకర్ నేత్రాలయంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయనున్నట్లు పేర్కొన్నారు.

కోటేశ్వర హరిహర క్షేత్రంలో పూజలు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని కోటాగరం గ్రామంలోని శ్రీ కోటేశ్వర హరిహర క్షేత్రంలో సోమవారం అభిషేకం పూజలు వైభవంగా నిర్వహించారు. కర్ణాటక రాష్ట్రం కేజీఎఫ్‌కు చెందిన నవీన్, సింధు ఉభయదారులుగా వ్యవహరించగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మానందం స్వామీజీ ఆధ్వర్యంలో కోటేశ్వరస్వామికి అభిషేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఉభయదారులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సీకే వెంకటేష్, గ్రామస్థులు భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ ముఖ్యమంత్రిగా జగన్

ప్రజాశక్తి - ఎస్ఆర్‌పురం: సీఎం జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రతో రాష్ట్రమంతా తిరిగి ప్రజాసమస్యలు తెలుసుకుని ఉత్తమ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని కొత్తపల్లి మాజీసర్పంచ్ బలిజ సంఘం నాయకుడు విజయబాబు అన్నారు. పాదయాత్ర పూర్తై నాలుగు సంవత్సరాలైన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో వైయస్సార్ విగ్రహం ఎదుట కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో గ్రామాల్లో పర్యటించిన ముఖ్యమంత్రి అన్ని వర్గాల, అన్ని కులాల సమస్యలను అవగాహన చేసుకుని వారికి అనుకూలంగా అనేక పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, స్థానిక సర్పంచ్ హరితకుప్పయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొత్తపల్లి దేవరాజు రెడ్డి, కోఆప్షన్ నెంబర్ యేసు రత్నం, వైఎస్ఆర్సిపి నాయకులు జనార్ధన్, హరి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

గర్భిణులు వైద్యుల సలహాలు పాటించాలి

ప్రజాశక్తి- సోమల : గర్భవతులు ప్రభుత్వ వైద్యుల సలహాలను సూచనలను పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పెద్ద ఉప్పరపల్లి వైద్యాధికారిని రమ్యశ్రీ కోరారు. సోమవారం ప్రధానమంత్రి సురక్ష అభయాన్ కార్యక్రమంలో భాగంగా వైద్యశాల పరిధిలోని 24మంది గర్భవతులకు వైద్యపరీక్షలను నిర్వహించారు. గర్భవతులు సుఖ ప్రసవం కోసం పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వైద్యుల సూచనల మేరకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించుకోవాలని కోరారు. బాలింతలు తల్లిపాలనే పిల్లలకు ఇవ్వాలని వైద్యుల సూచనల మేరకు పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని కోరారు.

ఎస్ఆర్ పురం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ పల్లవి గర్భిణులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్ష మాతత్వ అభియాన్ పథకం కింద ప్రతినెలా 9వ తేదీ అవసరమైన పరీక్షలను నిర్వహించి, వారి ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ మహిళలు పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అదేవిధంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సలహాలు సూచనలు ఇచ్చారు. ల్యాబ్ టెక్నీషియన్ డేవిడ్ గర్భిణీ మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించారు.

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE,CHITTOOR
O.E.P.NO.4 OF 2019
O.S.NO. 261 OF 2010
Between :
K.M.Rajachandra Yadav ......D.Hr
And:
R.Prasad ...J.Dr
UNDER ORDER 21 RULE 22 NOTICE TO JUDGEMENT DEBTOR
To
R.PRASAD
son of Subbararayadu, residing at D.No.20-24/1,Naidu Buildings,Chittoor
Sir,
Please take notice that D.Hr.has filed the above execution petition against you and the same is stands posted to 03-02-2023 for service of notice on you and may appear at 10-30 A.M.before the above said court either in person or through an Advocate, otherwise the matter will be decided expate
//By order of the Court//
Sd/- N.VISWANATHA REDDY,
Advocate for D.Hr
Chittoor, Date :03.01.2022

IN THE COURTOF THE IX ADDITIONAL DISTRICT JUDGE OF CHITTOOR
E.P.NO. 07 OF 2021
A.R.C.NO. 501 OF 2013
Between :
Shriram City Union Finance Limited, Palamaner Branch rep by its Authorised person V.Mani ......D.Hr
And:
C.Ibrahim Basha & others ...J.Dr
EP NOTICE TO THE JDR
To
C.Ibrahim Basha,
S/o Khadar Basha,
H.No.1-14/2,K.Koturu Village,
V.Kota,Chittoor District
Whereas the above name D.Hr. has filed the above EP for recovery of balance amount due under the loan transaction on the file of above named Court against you and the same pending before the above named Court for Notice to you on 03-02-2023. This is to inform you if you have got any objections you may appear before the above named Court at 10-30 A.M on 03-02-2023 either in person or through an advocate and file your objections.If you fail to do so, the matter will be decided exparte.
Hearing Date : 03-02-2023
Sri C.HARIKRISHNA,B.SC.,B.L.,
Advocate, Gandhi Road Ext,CHITTOOR

IN THE COURTOF THE IX ADDITIONAL DISTRICT JUDGE OF CHITTOOR
E.P.NO. 58 OF 2021
A.R.C.NO. 1227 OF 2014
Between :
Shriram City Union Finance Limited, Palamaner Branch rep by its Authorised person V.Mani ......D.Hr
And:
J.G.Shinde@S.Jagannath & others ...J.Dr
To EP NOTICE TO THE JDR
J.G.Shinde@S.Jagannath S/o S.Ganapathi Rao, Hindu,Aged about 57 years,D.No.22-33, Lakshman Sing Street, Newpet, Palamaner, Chittoor District,Business at S.J.S.Jewellers, D.No.22-33,Lakshmi Sing Street,Newpet, Palamaner,Chittoor District
Whereas the above name D.Hr. has filed the above EP for recovery of balance amount due under the loan transaction on the file of above named Court against you and the same pending before the above named Court for Notice to you on 31-01-2023. This is to inform you if you have got any objections you may appear before the above named Court at 10-30 A.M on 31-01-2023 either in person or through an advocate and file your objections.If you fail to do so, the matter will be decided exparte.
Hearing Date : 31-01-2023
Sri C.HARIKRISHNA,B.SC.,B.L.,
Advocate, Gandhi Road Ext,CHITTOOR

IN THE COURTOF THE IX ADDITIONAL DISTRICT JUDGE OF CHITTOOR
E.P.NO. 08 OF 2020
A.R.C.NO. 151 OF 2017
Between :
Shriram City Union Finance Limited, Palamaner Branch rep by its Authorised person V.Mani ......D.Hr
And:
M.Manohar & others ......J.Dr
To EP SALE NOTICE TO THE JDR
JDr 1.M.Manohar, S/o Doraswamy Naidu, D.No.37-88,Vootlavaripalli,Pakala, Chittoor District-517112
JDr 2.M.Doraswamy Naidu, S/o Munaswamy Naidu,D.No.37-88, Vootlavaripalli,Pakala, Chittoor District-517112
Whereas the above name D.Hr. has filed the above EP for recovery of balance amount due under the loan transaction on the file of above named Court against you and the same pending before the above named Court for Sale Notice to you on 16-02-2023. This is to inform you if you have got any objections you may appear before the above named Court at 10-30 A.M on 16-02-2023 either in person or through an advocate and file your objections.If you fail to do so, the matter will be decided exparte.
Hearing Date : 16-02-2023
Sri C.HARIKRISHNA,B.SC.,B.L.,
Advocate, Gandhi Road Ext,CHITTOOR

IN THE COURT OF THE VIII ADDL. DISTRICT JUDGE OF CHITTOOR
E.P.NO. 1 OF 2022
O.S.NO. 5 OF 2014
Between:
B. Mallika ... Decree Holder.
And :
S. Varalakshmi ... Judgment Debtor.
NOTICE TO JUDGMENT DEBTOR.
To
S. Varalakshmi, W/o S. Manohar,
D.No.23-339, Vidhya Nagar,
Kongareddy palli post,
Chittoor town and District.
Madam,
Please take notice that the above E.P.No.1 of 2022 in O.S.No.5 of 2014 filed by the Decree Holder against the Judgment Debtor (you) for attachment of the E.P. schedule mentioned property, is stands posted to 24.01.2023 for your appearance. If you do not appear on 24.01.2023 at 10.30 a.m. before this Hon'ble Court either in person or through an Advocate the matter will be decided on ex-parte.
Sd/- C. DAMODARAIAH,
Counsel for Decree Holder.
Chittoor, Date : 09.01.2022

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PUTTUR
I.A.NO. 121/2022
I.P. NO. 12/2019
Between :
ravuru Dhakshayani and another ... Petitioner/3rd Parties
And:
P. Bharath Kumar and others ... Respondents
NOTICE TO PROPOSED RESPONDENT NO. 8
To
R8. R. Chandra Sekhar S/o. R. Rangaiah
Thimmaiahpalli Village, Marakalakuppam Post, Gudipala Mandal, Chittoor District.
Sir,
Please take notice that the petitioners/3rd parties filed the above I.A. No. 121/2022 to implead them as respondents 2 and 3 in the above case. The said I.A. was posted to 02-02-2023 for your appearance in the above I.A. if you have got any objections you may appear on 02-02-2023 at 10.30 A.M. either in person or through your counsel and file your objections. In the event of your failur, the matter will be decided exparte.
Hearing : 02-02-2023
Sri K. PURUSHOTHAM, M.A., B.L.,
Advocate for petitioners/3rd parties.